సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 24, ఏప్రిల్ 2024 పేజీలు - 8

### ఎనిమిది మంది అభ్యర్థులు

# 9 సెట్ల నామినేషన్లు దాఖలు









***నల్గొండ జిల్లా బ్యూరో***

లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 5వ రోజైన మంగళవారం నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం (8) మంది అభ్యర్థులు (9) సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. వీరిలో ఇద్దరు రాజకీయ పార్టీ అభ్యర్డులు కాగా, మిగిలిన ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు. బిఆర్ఎస్ పార్టీ తరపున కంచర్ల కృష్ణారెడ్డి (2) సెట్లు నామినేషన్ దాఖలు చేయగా, ఎస్‌జెపి (సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా) తరపున సుంకర లింగయ్య ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా అఖిల్ సంపంగి (1) సెట్, రేళ్ళ పెద్ద నరసింహారావు (1) సెట్, సుంకరి రమేష్ (1) సెట్, అబ్దుల్ మాలిక్ (1) సెట్, కిన్నెర యాదయ్య (1) సెట్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు (1) సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థుల్లో కిన్నెర యాదయ్య ఈ నెల 19న ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసి, తిరిగి మంగళవారం మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నల్గొండ లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన నామినేషన్లను స్వీకరించారు.

# ఎన్నికల నియావళిని ఉల్లంఘిస్తే చర్యలు

### – జిల్లా ఎస్పి చందనా దీప్తి



***నల్గొండ జిల్లా బ్యూరో***

పార్లమెంట్ ఎన్నికలు నేపథ్యంలో అభ్యర్థులు సభలు, సమావేశాలు, ర్యాలీల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లం గిస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి చందనా దీప్తి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు నామినేషన్ సమయంలో అభ్యర్థుల, వారి స్టార్ కంపైనర్, ఎవరైనా నామినేషన్ల సమయంలో సభలు, ర్యాలీలు నిర్వహించేటప్పుడు పోలీసు వారి ముందస్తు అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీ నేతల బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించే సమయంలో ఇతర పార్టీ నేతలు చెడగొట్టే ఉద్దేశ్యంతో అక్కడ తమ అనుచరులతో అల్లరి చేయటం, గొడవలు సృష్టించటం, అభ్యంతరకరంగా ప్రవర్తించటం చేయరాదు. నామినేషన్ సమయంలో రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఎవరైనా ప్రజలను ఆకర్షించడానికి కార్యక్రమాలు చేపట్టడం లేదా ప్రజలను ప్రేరేపించడం చేయరాదు. పోటీలో ఉన్న అభ్యర్థి వ్యక్తి గత ప్రతిష్ఠకు భంగం కలిగించే రీతిలో లేదా ఎవరైన అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకునే విధంగా అపవాదులు వేయడం, ప్రకటనలు ఇవ్వడం లాంటివి చేయకూడదు. పై ఉల్లంఘలను అతిక్రమిస్తే ఐపిసి సెక్షన్స్ 188,505(2),171 జి, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్స్ 123,127 ఇతర చట్టాల ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేయబడతాయి అని అన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధులై కృషి చేయాలి

### టీపీసీసీ భువనగిరి పార్లమెంట్ మునుగోడు నియోజకవర్గ కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యరెడ్డి





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల రణరంగం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంకణ బద్ధులై చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు పని చేయాలని బొజ్జ సంధ్యారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం చౌటుప్పల్ పురపాలక పరిధి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ, ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి, భువనగిరి పార్లమెంట్ మునుగోడు నియోజకవర్గ కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేయడం నాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందన్నారు, రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి కి ఒక్క అవకాశం కూడా ఇవ్వొద్దన్నారు. గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ చేసిన దొంగ హామీలను మోసాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కెసిఆర్, మోడీ, కలిసి రాష్ట్రాన్ని దేశాన్ని పెత్తందారులకు కొమ్ము కాస్తుంది అన్నారు. బడుగు బలహీన వర్గాల పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు, భువనగిరి నియోజకవర్గం నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని 4 లక్షల మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, నాయకులు మోగుదాల రమేష్, అంతటి బాలరాజు, కామిశెట్టి భాస్కర్, కోయడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, సందగళ్ళ సతీష్ గౌడ్, పందుల రాజేష్ గౌడ్, బోయ రామచంద్రం, తిరుపతి రవీందర్, చామకూర రాజయ్య, కంచం సత్యం, శీను, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించండి

### నిజాయితీ నిబద్ధతగల సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించండి

### సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు వెంకట్

బీబీనగర్, మేజర్‌న్యూస్ : అవకాశవాద మతోన్మాద పార్టీలను ఓడించి నిజాయితీ నిబద్దతగల సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి యండి జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు వెంకట్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వెంకట్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం, పౌర హక్కులు ఉండాలంటే కేంద్రంలో బిజేపీ ఓడి ఇండియా కూటమి గెలవాలని అన్నారు. దేశంలో బిజేపి ఓడిపోతే ప్రజలు అభివృద్ధి చెందుతారని బిజేపి గెలిస్తే ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలు కోట్లాది రూపాయల సంపద పెరుగుతుందని తెలిపారు. దేశ ప్రజల అభివృద్ధి కోసం బీజేపీని ఓడించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతుందని భయంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాల్లో ముస్లిం హిందువుల మధ్య విద్వేషం పెరిగే విధంగా ఐక్యత దెబ్బతినే విధంగా మాట్లాడడం అన్యాయం అన్నారు. దేశంలో మతోన్మాద బిజేపి మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలో ఏ ఒక్క ప్రభుత్వ రంగ సంస్థలు ఉండకూండా చేస్తారని ఆవేధన వ్యక్తం చేశారు. బిజేపి తన ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగం, ధరలు, ప్రభుత్వ రంగం, ఉపాధి హామీ కార్మికుల, వ్యవసాయ కార్మికులు, పేదల సంక్షేమం అభివృద్ధి గురించి ప్రస్తావించకపోవడం అన్యాయమన్నారు. దేశం కోసం నికరంగా పనిచేసే కార్మిక వర్గ పర్యావ జనాల కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమిని దేశవ్యాప్తంగా బలపరిచి గెలిపించాలని కోరారు. బీసి జనగణన చేయని బిజేపి బీసి అభ్యర్థికి నియోజకవర్గంలో ఓట్లు అడగ డం సిగ్గుచేటుని అందుకే బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించి నిరంతరం ప్రజల పక్షాన అలుపుగని పోరాటం చేస్తున్న సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు వెంకటేష్, కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటి సభ్యులు గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, టంటం వెంకటేష్, బండారి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సంపదలను కొల్లగొట్టి కార్పొరేట్ సంస్థలకు కట్టి పెడుతున్న మోడీ

వివరాలు 8లో

సూర్య



# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలువుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నివుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిలైట్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలువులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ.11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడువు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆవుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్దాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడువు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్రి ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు వూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలువుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నివుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృాఎతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగుటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు. రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరువుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి.

సూర్య



## భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్‌కు తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కార్యక్రమానికి మంగళవారం మునుగోడు మండలం నుండి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు తరలి వెళ్లినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి గడ్డ మీద బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి ఓ బిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య, సీనియర్ నాయకులు కంభంపాటి నర్సింహ్మా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మొగదాల లింగస్వామి, మాజీ సర్పంచ్ పగిళ్ళ బిక్షం, దళిత మోర్చా జిల్లా నాయకులు నీరుడు రాజారామ్, పందుల నర్సింహ్మా, ఏర్పుల క్రాంతి కుమార్, మేక మాదవ రెడ్డి, కర్నాటి లింగయ్య పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపీ అభ్యర్థిగా ఎం.డి.జాంగిర్‌ను గెలిపించండి


### సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు లక్ష్మి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జాంగిర్ ను భువనగిరి ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు లక్ష్మి ప్రజలను కోరినారు. మంగళవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై సిపిఎం కార్యకర్తలచే ర్యాలీ నిర్వహించి తదనంతరం తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ప్రచార రథం పై ప్రజలను ఉద్దేశించి మాట్లాడినారు. గత పాలకులు కాంగ్రెస్ మీద వ్యతిరేకతతో బిజెపిని నెత్తినెక్కించుకుంటే తుంట తీసి మొద్దు ఎత్తుకున్నట్లు ఉన్నదిగా ఉన్నదని, బిజెపి ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమైందని, ప్రైవేటీకరణను ప్రజలపై దుందుడుగుగా అమలు చేస్తూ అంబానీ ఆధాని వంటి కుబేరులను పెంచి పోషిస్తుందని ఆరోపించారు.పేదలను మరింత పేదలుగా మార్చేసిందని అన్నారు.నిత్యవసర వస్తువులు పైపైకి పెరగడంతో పేద ప్రజలు కొనే పరిస్థితిలో లేరు అధిక భారంతో అప్పుల పాలు అవుతున్నామని గగ్గోలు పెడుతున్న ప్రజలకు ఈరోజు పెట్రోల్ గ్యాస్ డీజిల్ ఇలాంటి వాటి కూడా ధరలు విపరీతంగా పెంచడంతో తక్షణమే కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వాని గద్దతించాలని పిలుపునిచ్చారు.ప్రజా వ్యతిరేక చర్యలు, రైతు నల్ల చట్టాలు ప్రజలపై జివిస్టి మోపి కేంద్ర ప్రభుత్వం డబ్బును దోచుకుని మరల వాటినే ప్రజలకు కొన్ని ఉచితాలుగా ఎరచూపి ఓట్లు దండుకోవడం తప్ప ఏమీ లేదన్నారు . సిపిఎం భువనగిరి పార్లమెంటరీ అభ్యర్థి ఎండి జాంగిర్, సూర్యాపేట జిల్లా సిపిఎం కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బుర్ర శ్రీనివాస్ , పోలిశెట్టి యాదగిరిరావు, తదితర సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

### హుండీ ఆదాయం రెండు కోట్ల 30 లక్షలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం మంగళవారం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి 28రోజుల హుండీ ఆదాయం రూ.2,30,76,344, 2 కోట్ల 30 లక్షల 76,344, మిశ్రమ బంగారము 147 గ్రాములు, మిశ్రమవెండి 4కిలోల 900 గ్రాములు, విదేశీ రూపాయలు, అమెరికా 753 డాలర్లు, ఇంగ్లాండ్ 45 పౌండ్స్, యూఏఈ 230 దిరమ్స్, మలేసియా 10 రింగిట్స్, యూరోప్ 10 యూరో, నేపాల్ 10 రుపిస్, కెనడా 180 డాలర్స్, భూటాన్ 12, సౌదీ అరేబియన్ 53, రియల్ సింగపూర్ 11, డాలర్స్ ఇండోనేషియా 50000, శ్రీలంక 100, స్వీడన్ 20, క్రోనా డాలర్ల రూపంలో వచ్చాయని ఆలయ ఈవో తెలిపారు.

## నిరంతరం కార్మిక సమస్యల పైన పోరాటాల నిర్వహిస్తున్న ఎర్రజెండాను గెలిపించండి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి కార్మికులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిలబడి పోరాటాలు నిర్వహించే ఎర్ర జెండా ఎర్రజెండా అని రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. మంగళవారం ప్రచార కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలనుపెంచిన నేటి వరకు పెరిగిన ఏరియర్స్ ను ఇంతవరకు మున్సిపల్ కార్మికులకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఎయిర్ ఇయర్స్ను చెల్లించాలని గత నాలుగు నెలల క్రితం పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు సమ్మె నిర్వహించగా మున్సిపల్ చైర్పర్సన్ సమ్మెకు సానుకూలంగా స్పందించి పెండింగ్లో ఉన్న ఏరియాస్ ను మూడు నెలలో చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ మూడు నెలలు పూర్తయిన తర్వాత ఏరియర్స్ చెల్లించలేదని అన్నారు .వెంటనే మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న ఏరియాస్ ను చెల్లించాలని అదేవిధంగా సబ్బు లను నూనెలను అందించాలని వారు డిమాండ్ చేశారు .కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నేడు కార్మికుల పొట్ట కొట్టేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుందని కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేసే విధంగా అనేక ప్రయత్నాలు కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేసిందని దానికి వ్యతిరేకంగా ఎర్రజెండా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకున్నదని అన్నారు .కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు అనేక కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీ అటు టిఆర్ఎస్ పార్టీ ఏమాత్రం కూడా కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఒక్కసారి కూడా ప్రయత్నం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు .కార్మికుల కోసం పోరాటాలు చేయని వారు నేడు కార్మికులను కోట్లు అడిగే హక్కు లేదని అందుకనే కార్మికుల హక్కుల కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఎర్రజెండాను భువనగిరి పార్లమెంటులో ఎంపీ గా పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ నిరంతరం కార్మికుల సమస్యల పైన అధ్యయనం చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన వ్యక్తి కామ్రేడ్ ఎండి జాంగిర్ అని అన్నారు .అందుకే నిరంతరం కార్మికుల మధ్యలో ఉంటూ కార్మికుల సమస్యలపై పోరాటాల నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థిని అధిక ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు సిపిఎం అభ్యర్థి పార్లమెంటులో కార్మికుల హక్కుల కోసం కనీస వేతనాల జీవో అమలు కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తారని అన్నారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు ,రైతు సంఘం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి ,సీఐటీయూ మాజీ మండల కార్యదర్శి విష్ణు ,నాయకులు వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేడే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మదనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు జంగిటి .నరసింహ ,జే.శ్రీనివాస్ మరియు ఎండోమెంట్ అధికారులు తెలిపారు. 24వ తేదీ బుధవారం ఉదయం సుప్రభాత సేవ ,శ్రీ స్వామి వారికి అభిషేకములు, అలంకరణ ,పుష్ప అర్చన ,నీరాజనం, విఘ్నేశ్వర పూజ ,స్వస్తివాచనము ,ధ్వజారోహణము, శ్రీ స్వామివారి కల్యాణోత్సవం, శ్రీ స్వామివారి కల్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. 25వ తేదీ గురువారం శుభ్రబాత సేవ, త్రికాళ పూజలు ,నీరాజన మంత్రపుష్పం ,రాత్రి 7 గంటలకు స్వామివారిని మదనాపురం గ్రామంలో ఊరేగింపు. 26వ తేదీ శుక్రవారం శుప్రబాత సేవ ,త్రికాల పూజలు ,తీర్థ ప్రసాద వితరణ,అదేవిధంగా 27వ తేదీ శనివారం ఉదయం దివ్య రథోత్సవం , తదుపరి త్రికాల పూజలు అనంతరము తీర్థప్రసాద వితరణ ఉంటుందని ఈ జాతర .కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాతర ఉత్సవ కమిటీ సభ్యులు ,ఎండోమెంట్ అధికారులు తెలిపారు. ఇ కార్యక్రమాలు దేవస్థానం అభివృద్ధి కమిటీ మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.27వ తేదీ శనివారం రథోత్సవానికి దేవరకొండ ఎమ్మెల్యే నెనావత్. బాలు నాయక్, పలువురు ప్రముఖులు వస్తున్నట్లు మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి నరసింహ, బీసీ సెల్ మండల కాంగ్రెస్ నాయకులు జంగిటి. శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. జాతర ఉత్సవాలు ఎండోమెంట్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఎండోమెంట్ అధికారి తెలిపారు. 28వ తేదీ ఆదివారం ఉదయము సుప్రభాత సేవ, ప్రాత..కాల పూజ, చక్రస్నానం ,సాయంత్రం ప్రదోష పూజ ,తీర్థప్రసాద వితరణ ఉంటుందని దేవస్థానం అభివృద్ధి కమిటీ గ్రామ ప్రజలు తెలిపారు.

## అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృ్తి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృ్ద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృ్శ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి విజయోత్సవం వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలో జయంతి వేడుకలు నిర్వహించారు. సాయిబాబా దేవాలయంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణము జరిగింది. మోదుగుల మల్లెపల్లి గ్రామం లో అల్వాల అంజమ్మ నరసింహ దంపతుల కుమారుడు అల్వాల రమేష్ స్వప్న ఆంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి రవీంద్ర శర్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా గోడకొండ్ల వీటినగర్‌లో ఆంజనేయస్వామికి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోడకొండ్ల గ్రామంలో ఉదయం అభిషేకం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రము ఊరేగింపు నిర్వహించారు.

***భూదాన్‌పోచంపల్లి :*** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారము



విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల గుండా ఆటపాటలతో హనుమాన్ శ్లోకాలతో వీర హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి ఆనంద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, సురకంటి రంగారెడ్డి, బల్ల దుర్వాసులు, గంజి బసవలింగం, మండల పట్టణ అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్, బడుగు శివ కుమార్, చిట్టిమల్ల ప్రవీణ్ తండ రమేష్, రాజ్ కుమార్, దొడ్డమోని వంశీధర్, కస్తూరి అనిల్, గోశిక భాను, గంజి నవీన్, గడ్డం మహేష్, వంగూరి శివ, మధు సకినాల కనకయ్య, ధనుంజయ, మురళి, రాంప్రసాద్, బాలకృష్ణ, గజేంద్ర, సాగర్ పాల్గొన్నారు.

***చౌటుప్పల్ :*** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా 14



వార్డులో ఉన్న పాటి మీది భక్త ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను హనుమాన్ భక్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఊరేగింపు ర్యాలీని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, దేవాలయ చైర్మన్ సందగళ్ళ నాగరాజు, కౌన్సిలర్ సంద గళ్ళ విజయ సతీష్, ఉడుగు రమేష్, మోగుదాల రమేష్, పిల్లలమర్రి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, సిలివేరు శ్రీశైలం, వీరమల్ల యాదయ్య, బొబ్బిళ్ళ రాజేందర్, దేవస్థానం అర్చకులు పెద్ది కిషోర్ శర్మ, వివిధ పార్టీల నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




***యాదగిరిగుట్ట :*** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో హనుమాన్



జయంతి సందర్భంగా హనుమాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ హనుమాన్ ర్యాలీకి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ర్యాలీలో పాల్గొని హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 16,90,140.

# కెసిఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్

నూతనకల్, మేజర్‌న్యూస్ : పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు సాయంత్రం 6 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రోడ్ షో ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు,మహిళలు, యువత,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కెసిఆర్ కి స్వాగతం పలికి రోడ్ షో ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, నాయకులు చూడి లింగారెడ్డి, గాజుల తిరుమలరావు,భిక్కి బుచ్చయ్య గౌడ్,బత్తుల విద్యాసాగర్,బత్తుల విజయ్, తాడూరు సైదులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి ఆలయములో ఘనంగా తెప్పోత్సవం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ సన్నిధిలో చైత్ర పౌర్ణమి సందర్భంగా ఘనంగా తెప్పోత్సవం మంగళవారం రాత్రి కార్యక్రమం వైభవంగానిర్వహించారు. మొదటగా శ్రీ స్వామి అమ్మ వారిని ప్రత్యేక సేవను అలంకరించి ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగింపు చేపట్టి కొండపైన గల విష్ణు పుష్కరిణి నీటిలో తెప్పోత్సవం శాస్త్రోక్తముగా వేదమంత్రోచ్ఛరనల చేతసన్నాయి మేళాల నడుమశ్రీ స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, స్వామి అమ్మవార్ల, చైత్ర పౌర్ణమి తెప్పోత్సవ విశిష్టతను తెలియజేసారు. సుమారు ఉత్సవం గంటన్నర పాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొని తెప్పోత్సవ కార్యక్రమం తిలకించారు.

# ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ఎస్ఐ జూకురు సైదులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ జూకురు సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల, తాళ్ల సింగారం గ్రామాలలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి భరోసా కల్పిస్తూ పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు ఒక వజ్రాయుధం లాంటిదని అలాంటి ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,20 మంది సి ఐ ఎస్ ఎఫ్ ఫోర్స్ సభ్యులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగ జరిగిన హెూమియో వైద్య పితామహుని 269వ జన్మదిన వేడుకలు

## హెచ్ఎటీ అధ్వర్యంలో నిర్వహణ



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ సామ్యూల్ హనిమన్ 269వ జన్మదిన వేడుకలు మరియు ఎన్ రామయ్య స్మారక ఉపన్యాసం హిమాయత్ నగర్ లోని హె చ్ ఎ వ్ ు ఏ టి భవనంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్ ఎం ఏ టీ) ఆధ్వర్యంలో జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకలకు ప్రత్యేక అతిధులుగా హోమియోపతి తెలంగాణ ఆయుష్ అదనపు సంచాలకులు డాక్టర్ జె ఎస్ పి ఎస్, ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ లింగరాజులు పాల్గొన్నారు. హెచ్ఎంఏ టీ అధ్యక్షులు డాక్టర్ కే గోపాలకృాఎష్ణ , ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి దుర్గాప్రసాద్ రావు, ఇతర అతిథులతో కలిసి వారు హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనీమూన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించి, జ్యోతి ప్రజ్వలనతో హోమియో ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు తెలంగాణ ప్రాంత హోమియో వైద్య కళాశాలల సీనియర్ విద్యార్థులకు సైంటిఫిక్ సెషన్స్, పోస్టర్ ప్రజెంటేషన్ మరియు క్విజ్ పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎమ్ఏటి అధ్యక్షులు డాక్టర్ కే గోపాలకృాఎష్ణ అతిథులను ,డాక్టర్లను, విద్యార్థులను ఆహ్వానిస్తూ స్వాగతపాన్యాసం చేశారు. ప్రధాన



కార్యదర్శి డాక్టర్ జి దుర్గా ప్రసాద్ రావు ప్రతిఏటా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత హోమియో వైద్య సర్వీసులు ,ఇతర కార్యక్ర మాల గురించి వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ వేడుకలలో డాక్టర్ శామ్యూల్ హనీమూన్, హోమియోపతి వైద్య పితామహుడిగా చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణలోని అన్ని ప్రముఖ కళాశాలలో నుంచి పాల్గొన్న విద్యార్థులతో హెచ్ఎమ్ఏటి భవనం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద సందడి నెలకొన్నది. అతిథులు , సీనియర్ డాక్టర్లు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఎంతో శ్రమకోర్చి అసోసియేషన్ వారు ఘనంగా ఏర్పాటు చేసిన హోమియో ఫెస్ట్ కన్నుల పండగగా జరగటం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. తెలంగాణలో హోమియో వైద్య పురోగతికి హెచ్ఎంఏటి చేస్తున్న సేవలు వెలకట్టలేని కొనియాడారు. హోమియో వైద్యాన్ని అభ్యసిస్తున్న విద్యార్థులకు హెచ్ఎంఏటి దిక్సూచిలా పనిచేస్తుందని అన్నారు. ఈ హోమియో ఫెస్ట్ కార్యక్రమానికి డాక్టర్ స్వ్రాఎతి సమన్వయకర్తగా వ్యవహరించగా, డాక్టర్ చాముండేశ్వరి, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ హర్షిత, డాక్టర్ గౌతమ్ లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు స్పాన్సర్ గా డాక్టర్ రఘురాం, కార్యక్రమ కన్వీనర్లుగా డాక్టర్ వేణుగోపాల్ గౌరీలు బాధ్యతాయుతంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామిరెడ్డి, జిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డోలే, ఎంఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు, హంస కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ ఉమేష్, గురునానక్ కళాశాల ప్రిన్సిపాల్ బి వై రేణుక,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెన్నై ట్రేడ్ సెంటర్‌లో 3 బి2బీ మెగా ఎక్స్‌పోస్‌కు మిడ్డాస్ టచ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎగ్జిబిషన్లు, ఈవెంట్లు, డిజిటల్ మార్కెటింగ్ని నిర్వహించడంలో నిపుణుడైన మిడాస్ టచ్ ఈవెంట్స్ మే 2న చెన్నైలోని నందంబాక్కమ్లోని చెన్నై ట్రేడ్ సెంటర్, హాల్-1లో వార్మాట్, టాప్యాక్, ఆటోరోబోట్ అనే 3 బి2బి మెగా ఎక్స్పోస్ 3వ ఎడిషన్ను నిర్వహిస్తోంది. , 3, 4, 2024, మెటీరియల్ హ్యాండ్లింగ్, వేర్హౌసింగ్, లాజిస్టిక్స్, స్టోరేజ్, ప్యాకేజింగ్, ఆటోమేషన్, రోబోటిక్స్కి సంబంధించిన రంగాలలో దక్షిణాది పరిశ్రమల నైపుణ్యాన్ని ప్రదర్శించడం కోసం నిర్వహిస్తున్నారు. ఫుట్ఫాల్, వ్యాపార ఆదాయం వివేకానందన్, డి – మిడాస్ టచ్ ఈవెంట్స్లో డైరెక్టర్, మూడు ఎక్స్పోస్ల 3వ ఎడిషన్లో దాదాపు 10,000 మంది ప్రజలు పాల్గొనే అవకాశం ఉందని, ఈసారి దాదాపు 50 కోట్ల బిజినెస్ జరగనుంది. ఎగ్జిబిషన్ గురించి: వేర్హౌసింగ్, మెటీరియల్ హ్యాండ్లింగ్, టోటల్ ప్యాకేజింగ్ ఎక్స్పో, ఆటోమేషన్, రోబోటిక్స్) పేరుతో ఉన్న ఎగ్జిబిషన్లు 150కి పైగా కంపెనీలను ఆకర్షించడానికి సిద్ధంగా ఉన్నాయి, ఇవి వ్యాపార నెట్వర్కింగ్ను నిర్మించడానికి ఉత్తమ ఆధారాలు వనరులను కలిగి ఉన్నాయి. ఎవరు హాజరు కావచ్చు: ఆటోమోటివ్ ఇండస్ట్రీ, ఆయిల్ గ్యాస్ ఇండస్ట్రీ, టెక్స్టైల్ ఇండస్ట్రీ, పవర్ ఇండస్ట్రీ, పవర్ ఎనర్జీ, ఐరన్ స్టీల్, మెటల్ ఇండస్ట్రీస్, ఫార్మాస్యూటికల్స్, మెషిన్ టూల్ తయారీదారులు, ఫుడ్ ప్రాసెసింగ్, కెమికల్స్, పెట్రోకెమికల్స్, పెట్రోకెమికల్స్ వంటి వారికి ఎక్స్పోస్ తెరవబడుతుంది , రంగులు, విండ్ ఎనర్జీ, థర్మల్ ఎనర్జీ, న్యూక్లియర్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీ, ట్రేడర్స్, మెషిన్ ఇండస్ట్రీ, కాలిబ్రేషన్, టెస్టింగ్ ఎక్విప్మెంట్ ప్రొవైడర్స్, స్టోరేజ్, ప్యాకింగ్ సొల్యూషన్ ప్రొవైడర్స్, గవర్నమెంట్ ఏజెన్సీస్, మెటీరియల్ హ్యాండ్లింగ్, ఆటోమొబైల్, ఆర్కిటెక్ట్స్, బిల్డర్స్ కన్సల్టెంట్స్, .... , ఫ్రైట్ ఫార్వార్డర్లు, కార్గో కంటైనర్ కంపెనీలు, రిటైల్ కన్స్యూమర్ ప్యాక్డ్ గూడ్స్ (), షిప్పింగ్, పోర్టు, రైల్వేలు, టెర్మినల్స్ ఎయిర్లైన్స్, సప్లై చైన్ సొల్యూషన్ ప్రొవైడర్లు పాల్గొనవచ్చు. పాల్గొనే కంపెనీలు: వేర్హౌసింగ్, మెటీరియల్ హ్యాండ్లింగ్, స్టోరేజ్, ప్యాకేజింగ్, ఆటోమేషన్ రోబోటిక్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న కంపెనీలు ఉన్నాయి. మీ జ్ఞానాన్ని, పరిశ్రమ నిపుణులతో నెట్వర్క్ను విస్తరించుకోవడానికి మరియు మీ వ్యాపార కార్యకలాపాలను మార్చగల గేమ్-చేంజింగ్ సొల్యూషన్లను అన్వేషించడానికి ఈ అసాధారణ అవకాశాన్ని కోల్పోకండి.

# భారతీయ మార్కెట్‌లోకి లంక ఎస్ఎస్ఎల్ సుపీరియర్ జీఐ వైర్ ప్రొడక్ట్స్




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : జీఐ వైర్ ఇండస్ట్రీ దిగ్గజం, శ్రీలంకకు చెందిన ప్రముఖ కంపెనీ లంక స్పెషల్ స్టీల్స్ లిమిటెడ్ ఎల్.ఎస్.ఎస్.ఎల్.. భారతీయ మార్కెట్ లో రెండు ప్రత్యేకమైన గాల్వనైజ్డ్ స్టీల్ వైర్లను లాంచ్ చేసింది. లంక స్పెషల్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పౌల్ట్రీ 300, లంక స్పెషల్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రీమియం 100 పేర్లతో వీటిని అందుబాటులోకి తెచ్చింది. పౌల్ట్రీ రంగంలో వినియోగించేందుకు ఈ హైక్వాలిటీ ఉత్పత్తులు ఎంతగానో ఉపయోగప డతాయి. ఇండియన్ మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఎల్.ఎస్.ఎస్. ఎల్ ఈ ప్రొడక్ట్స్ ను రూపొందించింది. హైదరాబాద్ లోని రాడిసన్ హైటెక్ సిటీ హోటల్ లో ఈ కార్యక్రమం జరిగింది.వీటితోపాటుగా లంక ఎస్.ఎస్.ఎల్ తన తొలి ఓవర్సీస్ ఆఫీస్ ను హైదరాబాద్ లో ప్రారంభించింది. గచ్చిబౌలిలో దీన్ని ఏర్పాటు చేశారు. ఈబీ క్రిసీ గ్రూప్ ఛైర్మన్ ఎస్.డి.ఆర్ అరుద్ ప్రగాసం ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం ఈబీ క్రిసీ గ్రూప్ ఛైర్మన్ ఎస్.డి.ఆర్ అరుద్ ప్రగాసం మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్ లో మరింతగా విస్తరించడం ఎంతో ముఖ్యమని చెప్పారు.లంక స్పెషల్ స్టీల్స్ లిమిటెడ్ అనేది ఒకప్పుడు టాటా స్టీల్ కంపెనీలో ఒక భాగం. 2015లో దాన్ని ఈబీ క్రిసీ కో. పి.ఎల్.సి కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఇది శ్రీలంకలోని టాటా స్టీల్ గ్లోబల్ వైర్ ఇండియాకు ఏకైక ఏజెంట్ గా, పంపిణీదారుగా కొనసాగుతోంది. లంక ఎస్.ఎస్.ఎల్ సంస్థ భారతీయ మార్కెట్ కు కొత్తేమీ కాదు. ఎన్నో ఏళ్లుగా ఈ మార్కెట్ తో అనుబంధాన్ని కలిగి ఉంది అని వివరించారు.గ్లోబల్ మార్కెట్ లో అందులోనూ మొదటగా భారత్ లో తమ బ్రాండ్ ను అధికారికంగా ప్రారంభించడం పట్ల లంక స్పెషల్ స్టీల్స్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంతోష్ డిసిల్వా సంతోషం వ్యక్తం చేశారు. పౌల్ట్రీ, జనరల్ ఫెన్సింగ్ మార్కెట్ లో 30 ఏళ్ల అనుభవం ఉన్న సేలం వెల్డ్ మెష్ తమ కంపెనీకి అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ డిసిల్వా (డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లంక స్పెషల్ స్టీల్స్), నటరాజన్ (మేనేజింగ్ డైరెక్టర్ సేలం వెల్డ్ మెష్), ఉదయ్ సింగ్ బయాస్ (ప్రెసిడెంట్ ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్ మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్), చక్రధర్ రావు (డైరెక్టర్ ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్ మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్), గేయన్ పతినాయక (సేల్స్ మార్కెటింగ్ హెడ్ లంక స్పెషల్ స్టీల్స్ లిమిటెడ్) లు పాల్గొన్నారు.

# టకార బస్తీలో హనుమాన్ జయంతి ఉత్సవాలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; మోండా మార్కెట్ టకార బస్తీ లోని అశోక యువజన సంఘం మంగళవారం నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలను సికింద్రాబాద్ శాసనసభ్యుడు, బీ.ఆర్.ఎస్. ఎం పీ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామూహికంగా నిర్వహించే అన్ని మతాల ఉత్సవాలను పరస్పరం ఆనందోత్సవాలతో నిర్వహించుకోవడం జంట నగరాల ప్రత్యేకత అని అన్నారు. నిర్వాహక సంఘం కార్యదర్శి ధరం రాజ్ చౌదరి, బీఆర్ ఎస్ నేత రాజు సాగర్, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహానికి పద్మారావు గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వేసవి సెలవుల కోసం మన కూకట్‌పల్లిలో అతిపెద్ద ఎక్వటన్నల్ ఎగ్జిబిషన్, స్కూచో డైవింగ్...



కూకట్ పల్లి మెట్రో వై జంక్షన్ హుడా ట్రక్ పార్కింగ్ గ్రౌండ్ లో అతి పెద్ద ఫెరానా చాప ముక ద్వారం ఏర్పాటు చేశారు. భారతదేశంలోనే అతి పెద్ద ఎక్వటన్నల్ లో 600ల రకాల చాపలు ఏర్పాటు చేయడం, అంతే కాకుండా మొట్ట మొదటీ సారిగి దేశంలో స్కూబ్ డైవింగ్ ప్రదర్శనను ఇందులో అందుబాటులోకి తెచ్చారు.ఈ స్కూవ డైవింగ్ విదేశాలలో అది కూడా సముద్రంలో జరిగే ఈ విన్యాసం దేశంలో మొదటి సారిగా కూకట్ పల్లి ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీన్ని ప్రత్యేకంగా భూమిపై ఈ కళను ప్రదర్శించే విధంగా ప్రత్యేక ఎక్వటన్నల్ను తయారు చేయించారు. స్కూబ్ డైవింగ్లో లో ఆరితేరిన ఆడ, మగ వారు ప్రదర్శనలో పాల్గొని కనువిందు చేయనున్నారు. అంతే కాకుండా ఇందులో అన్ని రాష్ట్రాలకు చెందిన హోండి క్రాఫ్ట్, పర్నిచర్, ఇమిటేషన్ జ్యువెల్లరి, రాజస్థాన్ క్రాఫ్ట్స్, ఫుడ్ కోర్టు, చాట్ బండార్, వంటి 300 స్టాల్స్ ఇందులో ప్రత్యేకత. కుటుంబ సమేతంగా ఆనందించేందుకు ఇటాలియన్ పార్క్ చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు ఇందులో ఆనందించే విధంగా ఏర్పాటు చేసారు.

# భగవద్గీత పఠన ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం



వనస్థలిపురం,మేజర్న్యూస్ః శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం, వనస్థలిపురం భక్త సమాజం వారి సంయుక్తంగా నిర్వహించనున్న భగవద్గీత పఠన ఉచిత శిక్షణ శిబిరం మంగళవారం ప్రారంభమయింది. శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి డా. శిరిపురపు అప్పారావు, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు వేముల జయరాములు, ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యులు క్రిష్ణాదిశేషు, శంకర పుస్తకాలయ నిర్వాహకులు మంగపతి, భగవద్గీత బోధకులు గురువు అన్నమరాజు ప్రభాకర్‌రావు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, రవి శర్మలు జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా భగవద్గీత అవసరాన్ని, గొప్పతనాన్ని అతిధులు వివరించారు. శంకర పుస్తకాలయ నిర్వాహకులు మంగపతి శిక్షకులకు భగవద్గీత పుస్తకాలను ఉచితంగా అందజేయగా, వనస్థలిపురం భక్త సమాజం తరపున రవి శర్మ దేవాలయ కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలుజేశారు. ...

# కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ తరలి వెళ్లిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ గ,సబితా ఇంద్ర రెడ్డి , ప్రకాష్ గౌడ్ ,కాలే యాదయ్య , మాజీ ఎమ్మెల్యేలు పైలట్ రోహిత్ రెడ్డి ,మెతుకు ఆనంద్ ,మహేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శేరి లింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లతో కలిసి నామినేషన్ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి , గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు , బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద పాల్గొన్నారు.

# గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నాగోల్ డివిజన్ పరిధిలోని శివపూరి కాలనీ నందు భారస పార్టీ గడప,గడప కార్యక్రమం నిర్వహించారు.దానిలో బాగంగా జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కమల సుధీర్ రెడ్డి ఇంటి,ఇంటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాళ్లు రంగేశ్వరి,శిల్పరెడ్డి,కవిత,రంజిత్ గౌడ్,శ్రీధర్ గౌడ్,ఉమ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు : మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బాగ్ అమీర్ బాలాంజనేయ స్వామి దేవస్థానంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమణ పంతులు , ఆకుల లక్ష్మణ్ రావు,శేఖర్, శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు నమోదు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 17న శ్రీరామనవమి సందర్భంగా జరిగిన శోభాయాత్ర ముగింపు సభలో గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ చేసిన ప్రసంగం వివాదాస్పదం కావడంతో సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్లో 18 న కేసు నమోదు జరిగింది. ఆలస్యంగా హనుమాన్ జయంతి శోభాయాత్రకు ముందు ఈ విషయం బయటకు రావడం పోలీసులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. దీనిపై స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి స్పందిస్తూ... తాము జరగబోయే హనుమాన్ జయంతి శోభాయాత్ర దృష్ట్యా , అల్లర్లు చెలరేగి అవకాశం ఉంటుందని ఈ కేసు వివరాలను బయటకు చెప్పలేదని తెలిపారు. సోషల్ మీడియాలో బహిర్గతం అవడంతో మీడియాకు తెలపాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఐపిసి 188, 290 రెడ్ విత్ 34, సిటీ పోలీస్ యాక్ట్ 21/76 కింద కేసులు నమోదు చేశామని వెల్లడించారు.



ముషీరాబాద్ లో హనుమాన్ జయంతి వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు:ముషీరాబాద్ మేజర్ న్యూస్



వివేక్ నగర్ హనుమాన్ ఆలయం లో ఏమ్మెల్యే ముఠా గోపాల్ యువనేత జయ సింహా పాల్గొని పూజలు నిర్బహించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్



పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధీ పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం కాప్రా డివిజన్ లో సాయిబాబా నగర్ లో కాంగ్రేస్ పార్టీ నాయకులు ఇంటీంటా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశం అన్ని రంగాలలో ఎంతగానో అభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీకాంత్ ,నాయకులు నాగరాజు. సుమన్ ముదిరాజ్,మురళీ,జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బల్కంపేటలో హనుమాన్‌కు ప్రత్యేక పూజలు



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: శ్రీ వీర హనుమాన్ వ్యాయాంశాల, బల్కంపేట్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా వ్యాయామశాల నిర్వాహకులు శ్రీ రాజేశ్వర్ ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, సీనియర్ నాయకులు, కూతురు నరసింహ, వనం శ్రీనివాస్, కట్టా బలరాం, మోహన్, ముత్యాల సాయినాథ్, పాల్గొన్నారు.

# కేఎల్లార్‌కు శుభాకాంక్షలు తెలిపిన మేయర్ శాంతికోటేష్‌గౌడ్, బల్లి శ్రీను





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కెఎల్లార్) పుట్టిన రోజును మంగళవారం ఘనంగా నిర్వహించారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, జవహర్‌నగర్ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నివాసానికి తరలివెళ్లారు. వారి వెంట తీసుకెళ్లిన భారీ కేక్‌ను కట్ చేయించి జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కే ఎల్లార్ మేయర్ శాంతికి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు జేసుదాస్ చక్రవర్తి, ఆకుల ప్రభాకర్‌గౌడ్, శాగంటి వెంకటేష్, సిద్దులుయాదవ్, పి శ్రీనాథ్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## హెూటల్ తాజ్ కృష్ణలో సూత్ర లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ ప్రారంభం



హైదరాబాద్ మేజర్ న్యూస్: ఎప్పుడూ సంస్కృాఎతి, ఫ్యాషన్ మరియు రాజరిక సొబగులతో నిండి ఉండే దక్షిణ భారతదేశంలోని కీలక నగరం హైదరాబాద్ భారతీయ ఫ్యాషన్ సూత్ర లైఫ్స్టైల్ ఎగ్జిబిషన్. 2-రోజుల పాటుహోటల్ తాజ్ కృాఎష్ణ బంజారాహిల్స్లో మోడల్స్తో బిగ్ బాస్ ఫేమ్ నటి రితిక ప్రారంభించారు ఈవెంట్లో కళాకారులు, స్వతంత్ర డిజైనర్లను ఒకచోట చేర్చే ప్లాట్ఫారమ్ను అభివృాఎద్ధి చేయడం మరియు వస్త్ర, కళ మరియు నిర్మాణ సంపదతో నిండిన నగరంలో మునుపెన్నడూ చేయని ప్రదర్శనను రూపొందించడం కోసం శాశ్వతమైన ముద్ర వేయడానికి సందర్శకులు. సూత్ర ప్రదర్శన జరుగుతుంది సమయం ఉదయం 10 నుండి రాత్ర 9 గంటల వరకు ఉంటుంది. సూత్ర ఎగ్జిబిషన్ ప్రధాన ఆభరణాలు, ఫ్యాషన్ డిజైనర్లు, కళాకారులు మరియు వారి క్రియేషన్లను హైదరాబాద్ ప్రేక్షకులకు అందించడం కోసం దేశం నలుమూలల నుండి 65 డిజైనర్లను మహిళలు, పిల్లలు మరియు పురుషుల కోసం డిజైనర్ దుస్తులు, కొన్ని బెస్పోక్ ఆభరణాలు, చేతితో తయారు చేసిన బూట్లు, డిజైనర్ క్లచ్లు, అందమైన జుట్టు ఉపకరణాలు మరియు గృాఎహాలంకరణను ప్రదర్శిస్తారు. సూత్ర ఎగ్జిబిషన్ అనేది దుస్తులు మరియు ఫ్యాషన్ పరిశ్రమను కలిగి ఉన్న కార్యక్రమం. ఇది రిటైలర్లకు అనేక రకాల సమకాలీన మహిళలు మరియు పురుషుల సామాను కూడా అందిస్తుంది. ఈవెంట్లో అధునాతన మరియు ప్రస్తుత ఫ్యాషన్ ఆలోచనలు మరియు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రేరణ పొందే ఆవిష్కరణలు ఉంటాయి.

# శోభాయాత్ర భక్తులకు అన్నదానం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా హనుమాన్ శోభాయాత్రకు వెళ్లే భక్తులకు చైతన్యపురి మెట్రో స్టేషన్ వద్ద ఆపన్న హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాగత వేదికను చేశారు. అట్టి వేదిక వద్దకు ముఖ్య అతిధులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి , రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , బడంగ్ పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహా రెడ్డి , బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ , జి హెచ్ యం సి మాజీ కో-ఆప్షన్ మెంబర్ మల్లారవు శాలిని విచ్చేసి స్వామివారిని దర్శించుకొని శోభాయాత్రకు వెళ్లే భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉప్పల శివరామ్ గుప్తా , రాము, హరీష్, నాయకులు మంజుల రెడ్డి , పన్యాల జైపాల్ రెడ్డి , గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి , సుజాత తదితరులున్నారు.

# ప్రజా సంపదలను కొల్లగొట్టి కార్పొరేట్ సంస్థలకు కట్టి పెడుతున్న మోడీ

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : కేంద్రంలో పది సంవత్సరాలు పాలన కొనసాగించిన ప్రధాని మోడీ ప్రజా సంపదలను కొల్లగొట్టి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భువనగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ నిరంతరం స్థానిక ప్రజా సమస్యలపై పోరాడే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశంలో గత పాలనలో మతోన్మాత బిజెపి కుల, మతాలతో ప్రజలను విభజిస్తూ రాజకీయం చేస్తుందని విమర్శించారు. గత ఎన్నికలలో బిజెపి చేసిన వాగ్దానాల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకే కట్టిపెట్టి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసిన మోడీని మతతత్వ బిజెపిని ఓడించాలని వారన్నారు. అవకాశవాద రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్‌ను, ఓడించాలని కోరారు. నియోజకవర్గంలో ధన బలానికి, ప్రజా బలానికి మధ్య జరిగే పోటీలు ప్రజా ఫలం ఉన్న పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. అవకాశవాదంగా పూటకో పార్టీ మార్చే అభ్యర్థులను ఓడించి ప్రజా సమస్యలపై పోరాడే వారిని గుర్తించి ఓటెయ్యాలని అన్నారు. రాష్ట్రంలో గత పాలకులు నియంత, కుటుంబ పాలన మరో నిజాం పాలన కొనసాగిందని ఎన్నికలలో కెసిఆర్‌ను ఓడించినట్టే దేశంలో బిజెపిని కాంగ్రెస్‌ను ఓడించి సమస్యలపై పోరాడే అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మండల నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# ఎండి జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## - ఎండి పాషా, బండారు నరసింహ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పార్లమెంటు ఎలక్షన్లో అవకాశవద రాజకీయ నాయకులను, దేశ విచ్ఛిన్నకర శక్తులను రాజకీయ వ్యాపారస్తులను ఓడించాలని సిపిఎం సీనియర్ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నరసింహ అన్నారు. చౌటుప్పల మున్సిపాలిటీలో 10, 11, 19 వార్డుల్లో మంగళవారం సిపిఎం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చౌటుప్పల సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి పేద ప్రజల వైపు కార్మికుల హక్కులకు రైతుల పోరాటాలకు మహిళల రక్షణ బిల్లుల కోసం, మూసి జలాల ప్రక్షాళన కోసం విద్యార్థి యువజన అనేక పోరాటాలు నిర్వహించిన వ్యక్తి ఎండి జాహింగిర్ అని అన్నారు. ఈ రోజుల్లో దేశం ప్రమాద పరిస్థితుల్లో ఉందని మనం పోరాడి సాధించుకున్న స్వాతంత్రం మరియు రాజ్యాంగమును రక్షించుకోవాల్సిన సమయం ఆసన్న



మైందని అని అన్నారు. ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని, అవకాశవాద కాంగ్రెస్‌ని, ఏర్పాటు వాద టిఆర్ఎస్‌ని ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆకుల ధర్మయ్య, ఉష్కాగుల శ్రీను, గోశిక కరుణాకర్ మండల నాయకులు, ప్రజానాట్యమండలి నాయకులు, మహిళా సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి గడ్డ మీద క్యామ మల్లేష్ గెలుపు ఖాయం

## - మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

## - అధైర్యపడకండి అండగా ఉంటా

## - కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష

## - బిఆర్ఎస్ పార్టీని విడిచిన వారితో పార్టీకి ఏలాంటి నష్టం లేదు



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి గడ్డ మీద క్యామ మల్లేష్ గెలుపు ఖాయం అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక సత్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామ రక్ష తేల్చి చెప్పారు. తెలంగాణ కోసం పనిచేసిన నికార్సైన కార్యకర్తలు తెలంగాణ రాక ముందు నుండి అలాగే ఉన్నారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్, జిల్లాలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి నియోజకవర్గంలో నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. సామాజిక న్యాయం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. తెలంగాణ సాధనలో ఎన్నో ఒడిదుకులు ఎదురైనా కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ సిఎం కేసీఆర్ సస్యశ్యామలం చేసిండు అన్నారు. ఎన్నో ఏమి చేయలేనన్నారు. వర్షాలు లేని కాలంలో చెరువులు నింపిన కెసిఆర్ రైతన్నకు అండగా నిలిచారు అన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధిరాకంలోకి రాగానే అహంభావం తొని రాష్ట్రాన్ని అగం మాగం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కొన్ని శాఖలలో ఉన్న అధికారులను తీసివేసి వేయడం వలనే పాలన పరమైన మార్పులు వచ్చాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత గ్రామ,మండల కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 25 న సీఎం కెసిఆర్ రోడ్ షో చేయుటకు ప్రతి బూత్ నుండి 10 మంది చొప్పున బయలుదేరాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు. కొంత మంది నాయకులు పార్టీని వీడీ పోవడం మునుగోడు మండలానికి పట్టిన శని పోయింది అన్నారు. ఏది జరిగినా మన మంచికే జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలను అందరూ కలిసి మెలసి భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పగిల్ల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ మునుగోడు నియోజక వర్గం ఇంఛార్జి గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, జిల్లా నాయకులు పొలగొని సైదులు గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల శ్రీనివాస్ రెడ్డి, ఏడవల్లి సురేష్ కుమార్, ఎరుకొండ శ్రీనివాస్, గజ్జెల బాలరాజు, మారగోని అంజయ్య, ఈద శరత్ బాబు, జక్కలి లోకేష్ యాదవ్, జంగిలి సాంబయ్య, ఐతగోని విజయ్ కుమార్, పానుగంటి నరసింహ గౌడ్, సాదు భిక్షం, సోషల్ మీడియా విభాగం కన్వీనర్ బండారు వెంకన్న, బిఆర్ఎస్ యువజన నాయకులు బంగారు రవి,వనం సురేష్ కట్కూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు మాదిగలు మద్దత్తు

## గోసంగి శ్రీనివాస్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి ఆధ్వర్యంలో మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ మాదిగ ముఖ్యమంత్రి ముందు పెట్టిన ప్రధానమైన డిమాండ్లు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఒక రాజ్యసభ రెండు ఎమ్మెల్సీలు మాదిగల జనాభా తమాషా ప్రకారం నామినేట్ పదవుల్లో 15



తగ్గకుండా కార్పొరేషన్ చైర్మన్లు ఇవ్వాలని అధికారంలో మాదిగలకు భాగస్వామ్యం కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని ముఖ్యమంత్రికికి వివరించడం జరిగింది. ఈ డిమాండ్లపై ముఖ్యమంత్రి స్పందిస్తూ మాదిగల న్యాయమైన డిమాండ్లను కచ్చితంగా మా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణతో పాటు మాదిగలకు ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసే కీలకమైన పదవులు ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి మాట మీద నమ్మకంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో యావత్ మాదిగ జాతి 17 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి ఏకగ్రీవంగా తీర్మానించడతో మొత్తం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం మహాకూటమి కృషి చేస్తుందని ముఖ్యమంత్రిగా హామీ ఇవ్వడం వల్ల మొత్తం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పర్యటనలో భాగంగా రేపు నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి నామినేషన్‌లో పాల్గొనుటకు మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ మాన్య పోకల కిరణ్ కుమార్ మాదిగ నల్గొండ పట్టణానికి విచ్చేస్తున్న సందర్భంగా యావత్ మాదిగ జాతితో పాటు వివిధ మాదిగ సంఘాల ప్రతినిధులు మేధావులు విద్యార్థులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావలసిందిగా మాదిగ సంఘాల మహాకూటమి నల్గొండ జిల్లా కన్వీనర్ గోసంగి శ్రీనివాస్ మాదిగ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

# ఆర్థిక సహాయం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రానికి చెందిన ప్రజాపోరు దిన పత్రిక మాజీ జర్నలిస్టు మేడి నరసింహ కుమారుడు మేడి శివ శంకర్ అనారోగ్యంతో బాదపడుతుండగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు వట్టి శేఖర్ వైద్య ఖర్చుల కోసం తన వంతు సహాయంగా మంగళవారం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పలివెల మాజీ సర్పంచ్ చెర్కుపెల్లి వెంకటయ్య, ఈదుల కంటి కైలాసం, పోగుల ప్రకాష్, జంగిలి నాగరాజు, సాగర్ల లింగస్వామి, జిల్లెపెల్లి యాదయ్య, కర్నాటి లింగస్వామి,ఆరేళ్ళ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ధాన్యాన్ని ఎఫ్‌సిఐకి వెంట వెంటనే తరలించాలి

## ప్రత్యేక అధికారి ఎంపీడీవో సునీత

నూతనకల్, మేజర్‌న్యూస్ : సీఎంఆర్ ధాన్యాన్ని వెంట వెంటనే ఎఫ్‌సిఐకి తరలించాలని ప్రత్యేక అధికారి ఎంపీడీవో సునీత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలోని మమత బిన్నీ రైస్ మిల్‌ను తనిఖీ చేసి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు వచ్చిన సీఎంఆర్ ధాన్యాన్ని వెంట వెంటనే ఎఫ్‌సిఐకి తరలించాలని ఎట్టి పరిస్థితుల్లో నిల్వ చేయరాదని మిల్లు యజమానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శశికళ, ఆర్ఐ ప్రసాద్, మిల్లు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

